

# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 13, జూలై 2025

6 పేజీలు




## జీడీ నెల్లూరు నియోజకవర్గంలో సుపరిపాలనలో

# తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం







నెల్లేపల్లి గ్రామంలో 25 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన సిసి రోడ్లను ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి సురేష్ కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, గురజాల జగన్ మోహన్....నెల్లేపల్లేలో ప్రజా ప్రతినిధులకు ఘనంగా స్వాగతం పలికిన పట్టిన కూటమి నాయకులు, కార్యకర్తలు, బ్రహ్మరథం పట్టిన నెల్లేపల్లి ప్రజలుప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు వెళ్లి, స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రులు, ఎంపీ ఎమ్మెల్యేలు..

సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షత, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపరిపాలన పై సంతృప్తి వ్యక్తం చేసిన నెల్లేపల్లి ప్రజలు జీడి నెల్లూరు, నెల్లేపల్లి: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని జీడి నెల్లూరు మండలంలోని, నెల్లేపల్లి గ్రామంలో నిర్వహించారు.

ఇందులో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, గురజాల జగన్ మోహన్, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు నగర మేయర్ కుమారి అముద, టీడీపీ సీనియర్ నేతలు చల్లా బాబు, జీడి నెల్లూరు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతకు ముందు జీడి నెల్లూరుకు చేరుకున్న రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలకు జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నేతృత్వంలో..ఆ నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, పుష్పాలు, పళ్ళు, కూరగాయలతో తయారుచేసిన అతిభారీ గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 25 లక్షల ఎంపీ నిధులతో నెల్లేపల్లి గ్రామం, నెల్లేపల్లి దళిత వాడాలో నూతనంగా నిర్మించిన సి.సి.రోడ్లను ప్రారంభించారు మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు. తర్వాత నెల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, గడపగడపకు వెళ్లారు. సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి ప్రజలకు వివరించారు. ప్రజాసంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అదే సమయంలో స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గాలను చూపారు. ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు రావడంతో.. నెల్లేపల్లి ప్రాంతం ప్రజలతో క్రిక్కిరిసింది. ప్రజానికం కూడా వారి రాకను సాదరంగా ఆహ్వానించి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో తాము ప్రశాంతంగా ఉన్నామంటూ ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్.. భవిష్యత్తులో గంగాధర నెల్లూరు రూపురేఖలను మార్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.

ప్రజల జీవన ప్రమాణాల పెంచేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కొత్త సంస్కరణలను తీసుకురానున్నట్లు వారి వెల్లడించారు. పల్లె ప్రాంతాల ప్రగతి తమ ముందున్న ప్రథమ కర్తవ్యం అని, సీఎం చంద్రబాబు నేతృత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనిల ఆ ప్రాంత ప్రజలను కోరారు.



## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి మండలాధ్యక్షులు

**కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని ప్రసాదరావుకు విజ్ఞప్తి చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే**

చిత్తూరు :చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును, శనివారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్.., కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సారథులను చిత్తూరు ఎంపీకి పరిచయం చేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.., బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, తవణంపల్లి మండలాధ్యక్షులు వెంకటేష్ చౌదరి,ఐరాల మండలాధ్యక్షులు హరి బాబు నాయుదులకు శు భాకాంక్షలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పనిచేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.అనంతరం కొత్త మండలాధ్యక్షులు ఎంపీ, ఎమ్మెల్యేలను దుశ్శాలువా, గజమాలతో సత్కరించారు.

# గోరక్షే శ్రీరామరక్ష: నిరంజన్ వర్మ

**గో ఆధారిత పంచగవ్యపై శిక్షణ**

**నవంబరులో మూడు రోజులు జాతీయ స్థాయి సదస్సు**



తిరుపతి, జూలై12 మనం న్యూస్ : సమస్త మానవాళి మంచి ఆరోగ్యానికి గో ఆధారిత పంచగవ్య ఔషధాలే ప్రధానమని, ఇందుకు గోరక్షే శ్రీరామరక్ష అని కంచి మఠం విద్యాపీఠం పంచగవ్య ఆచార్యులు నిరంజన్ వర్మ గురూజీ పేర్కొన్నారు. శనివారం సాయం సంధ్య వేళ శ్రీవారి పాదాల చెంత నెలకొన్న అలిపిరి గోశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గో పాదయాత్ర నిర్వహించిన బాలకృష్ణ గురు స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు జాతీయస్థాయిలో సదస్సు నిర్వహించి 2000 మంది పైగా దేశం నలుమూలల నుంచి హాజరయ్యే గో బంధువులకు పంచగవ్య ఔషధాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో నిర్వహించ తలచడం అభినందనీయమని అభయ హస్త గోవింద సేవా మండలి సభ్యులు చంద్రమౌళి, జగన్నాథం, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, ఆర్ఎస్ఎస్ పద్మనాభరెడ్డి, కనుమూరి గీతాంజలి, ఝాన్సీ లక్ష్మీబాయి, ప్రసన్న లక్ష్మి, శ్రీపతి తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానికులుగా తమ వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తామని వారు తెలిపారు. మానవ మనుగడకు పంచేంద్రియాలు ఎలా ఉపయోగపడతాయో గోవు నుంచి లభించే పంచగవ్యాలు మంచి ఆరోగ్యానికి ఉపయుక్తమవుతా యన్నారు. ఈ సమావేశంలో శ్రీ వినాయక సాగర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి ఉపాధ్యక్షులు సుకుమార్ సహాయ కార్యదర్శి సాయి కృష్ణంరాజు, శివ ప్రసాద్ రాజు, శ్రీపతి, కనుమూరి గీతాంజలి, ప్రసన్న, లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## గురు వందన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




రాయచోటి జులై 12 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వారి ఆధ్వర్యం లో అన్నమయ్య జిల్లా శాఖ వారిచే రాయచోటి సాయి శుభ కళ్యాణ మండపంలో శనివారం జిల్లా అభ్యాస వర్గ మరియు గురు వందన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రికి ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ సంఘం నేతలు మంత్రికి గజమాలతో సత్కరించి సన్మానించారు

# శ్రీవారిని వారిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



తిరుమల, జూలై 12,మనం న్యూస్:తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా%ా%టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు మంత్రి కి లడ్డు ప్రసాదాలను అందజేసి అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించారు.అనంతరం ఆలయం వెలుపల మీడియాతి మాట్లాడుతూస్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది,గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన సమీక్ష సమావేశంలో చర్చించిన పలు విషయాలు పై నేడు టీటీడీ ఛైర్మన్, టిటిడి కార్యనిర్వాహణాధికారి, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది.ఈ సమీక్ష సమావేశంలో టీటీడీ ఛైర్మన్, టిటిడి ఉన్నతాధికారులతో పాటు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో కలిసి పాల్గొనడం జరుగుతుంది.టీటీడీ ఆలయ అభివృద్ధి పనులు భక్తులకు అందుతున్న సదుపాయాలు, భద్రత మరియు పరిపాలన అంశాలపై టీటీడీతో సమన్వయం పరుచుకొని , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహాలు, సూచనలు మేరకు సమీక్షలో చర్చించడం జరుగుతుంది.దేవాదాయ శాఖకు సంబంధించి అనేక విషయాల ప్రక్షాళన అనేది టీటీడీ నుంచి మొదలవ్వాలని గతంలోని చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగింది. ఆ దిశగానే ప్రక్షాళన మొదలైందిసామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే మా శాఖ లక్ష్యం, ప్రసాదల క్వాలిటీ విషయంలో దర్శనాలు త్వరగతిన అయ్యే విషయంలో, ఆలయాల పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉన్నము.రాష్ట్రంలో దేవాదాయ శాఖ ద్వారా సిజిఎఫ్ నిధులు, ధూపదీప నైవేద్యాలు స్కీములు కు సంబంధించి నిధులను కేటాయించడం జరిగింది. టీటీడీ, దేవాదాయ శాఖ సమన్వయం తో కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభను విరజల్లెందుకు కృషి చేస్తున్నాం అన్నారు మంత్రి రామ్ నారాయణ రెడ్డి.



## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పార్టీ నేతల కృతజ్ఞతలు..!

తిరుపతి రూరల్ జులై 12 మనం న్యూస్:ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంద విభాగాల్లో పదవులు పొందిన చంద్రగిరి నియోజక వర్గం నేతలు తమకు సిఫార్సు చేసిన పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పదవులు రావడానికి సిఫార్సు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు సామాన్య కార్యకర్తగా పనిచేసిన తమకు జిల్లా పార్టీలో అవకాశం కల్పించినందున బాధ్యతతో పనిచేస్తామన్నారు. పల్లెల్లో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి పనిచేస్తామన్నారు. పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్లి ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ఎండగట్టడానికి సిద్ధంగా వున్నామని చెప్పారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో బాగా పనిచేసినపుడే నాయకత్వ లక్షణాలు బయటపడతాయని, భవిష్యత్తులో రాజకీయంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందన్నారు. జగనన్న సైనికులుగా పనిచేసే అవకాశం కలిగినందుకు అందరూ గర్వించాలని, కూటమి పార్టీలన్నీ జతకట్టినా సరే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేరన్న విషయం ప్రజలకు తెలిసేలా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్, ఎర్రావారి పాళెం మండలాలకు చెందిన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# తిరుమలలో టీటీడీ ఈవో విస్తృత తనిఖీలు



తిరుమల,జూలై 12,మనం న్యూస్:శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరితో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలలోని సీఆర్వో కార్యాలయాన్ని ఆధునీకరించేందుకు చేపట్టిన ప్రణాళికలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. భవిష్యత్తులో యాత్రికుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా అధునాతన సౌకర్యాలతో సీఆర్వోను ఆధునీకరించేందుకు ఉన్న అవకాశాలను అధికారులతో ఆరా తీశారు.అదేవిధంగా నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని పరిశీలించి వెయిటింగ్ హాళ్లు, శుభ్రత, భద్రత ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.

ఈ తనిఖీల్లో టీటీడీ చీఫ్ ఇంజనీర్ సత్య నారాయణ, ఈఈ వేణు గోపాల్, డీఈ చంద్ర శేఖర్, డిప్యూటీ ఈవోలు భాస్కర్, సోమన్నారాయణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాముడు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



## బొజ్జల ఇంట అతిద్యం స్వీకరించిన మాజీ సభాపతి యనమల రామకృష్ణ

శ్రీకాళహస్తి, జులై 12,మనం న్యూస్. శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన మాజీ సభాపతి యనమల రామకృష్ణుడు కుటుంబానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. యనమల కుటుంబ సభ్యులనుబొజ్జల బృందమ్మ ఆప్యాయంగా పలకరించి నాటి గోపాల్ అన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర కి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వగృహం లో విందు ఏర్పాటు చేశారు.



## మేడికుర్తి గ్రామం లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం.

కలికిరి జూలై 12 మనం న్యూస్ :సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా శనివారం మేడికుర్తి గ్రామం మజ్జిగవాండ్ల పల్లె, కూకటి గొల్లపల్లె ల్లో టీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి కీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జి సూర్య ప్రకాష్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ కురభ సంఘం కన్వీనర్ జనార్ధన్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు పూర్ణ చంద్ర, ప్రహ్లాద, గంగరాజు, రాఘవేంద్ర బూత్ కన్వీనర్ శ్రీధర్ ,కో కన్వీనర్ గంగరాజు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిత్తూరులోని కాజూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని కాజూరులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారితో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ దొరబాబు గారు, నగర మేయర్ కుమారి ఆముద గారు, పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు గారు, చూడా చైర్ పర్సన్ శ్రీమతి కటారి హేమలత గారు, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాజూరు బాలాజీ, కాజూరు రాజేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాజూరుకి విచ్చేసిన రాష్ట్ర మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారికి పుష్పాలు, గజమాలతో కాజూరు ప్రాంత కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు...ఘన స్వాగతం పలికారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ.. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాజూరు ప్రజలకు వివరించారు ప్రజా ప్రతినిధులు..

ఇది మంచి ప్రభుత్వం అంటూ.., రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వాన్ని ప్రశంసించి.., మళ్లీ మాకు కూటమి ప్రభుత్వమే కావాలంటూ తమ ఆకాంక్షను కాజూరు ప్రాంత ప్రజలు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియజేసారు.

### చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో

# కుటుంబ సలహా కేంద్రం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి

చిత్తూరు జూలై 12, మనం న్యూస్ : ఈ ఒక్క సంవత్సరంలోనే జిల్లా వ్యాప్తంగా 482 కుటుంబాలలో తలెత్తిన సమస్యలు, విభేదాలను కుటుంబ సలహా కేంద్రం, కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించి, వాటిని మళ్లీ ఐక్యంగా చేయడంలో విజయవంతమైంది.ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన 52 కుటుంబాలు, విదేశాల నుండి వచ్చిన మూడు కుటుంబాలలో విభేదాలను సైతం పరిష్కరించి, అనుబంధాన్ని పునరుద్ధరించారు.సమాజ శ్రేయస్సు కోసం కుటుంబంలో స్థిరత్వం, మహిళల భద్రతే లక్ష్యంగా గత సంవత్సరం చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ మార్గదర్శకతను, ప్రోత్సాహాన్నీ తోడుగా చేసుకొని చిత్తూరు పట్టణంలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సలహా కేంద్రం (ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్) ను 12-07-2024 న ప్రారంభించబడింది.ఈ కేంద్రం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు సుమారు 482 కుటుంబాలకు మానవీయ దృక్కోణంతో పరిష్కారం లభించింది. వివాహ జీవితంలో వచ్చిన సమస్యల నుంచి, కుటుంబ సభ్యుల మధ్య వచ్చిన అంతరాల వరకూ ఈ సలహా కేంద్రం వందలాది కుటుంబాలను మళ్లీ ఒకచోట కలిపే సానుకూల వేదికగా నిలిచింది. ఈ సంవత్సరం కాలంలో748 కుటుంబ సదస్సులు నిర్వహించబడ్డాయి.మానసిక నిపుణులు, చట్ట నిపుణులు, కౌన్సిలర్ల సహకారంతో 482 కేసులు సంతృప్తికరంగా పరిష్కరించబడ్డాయి్న 181 మందిని గృహ హింస కేంద్రానికి సూచించబడింది్న 58 మందిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయగా, 27 మందివి పెండింగ్‌లో ఉంది. అవగాహన కార్యక్రమాలు, మహిళా శక్తీకరణంపై శిక్షణలు, వర్క్‌షాప్‌లు నిర్వహించి మహిళలకు న్యాయబద్ధమైన మార్గదర్శకత కల్పించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ మాట్లాడుతూ




“మహిళల భద్రతకు ఇది ఒక చైతన్య వేదికగా మారింది. గత సంవత్సరం ప్రారంభించిన ఈ కుటుంబ సలహా కేంద్రం, సమస్యల పరిష్కారానికి ఒక దృఢమైన ఆధారంగా నిలుస్తూ సమాజంలో శాంతి, సుస్థిరతకు దోహదం చేస్తోంది. ప్రతి కుటుంబం సమాజానికి ఒక మూలస్తంభం. ఈ కేంద్రం ఆ మూలస్తంభాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది అని తెలిపారు. ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా కుటుంబ సభ్యుల మధ్య పరస్పర నమ్మకాన్ని పెంపొందించడమే కాక, మహిళలు న్యాయంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పగలిగే ఒక విశ్వాస వేదికను ఏర్పరిచింది. చట్టపరమైన కౌన్సిలింగ్, మానసిక మద్దతు వంటి అనేక విభాగాల్లో బాధితులకు మార్గనిర్దేశనం అందిస్తోంది. గత ఏడాది ఈ కేంద్రం ప్రారంభోత్సవంలో, ఎస్పీ గారు స్వయంగా సదుపాయాలు పరిశీలించి, అవసరమైన ఏర్పాట్లకు సూచనలు చేశారు. అదేవిధంగా, పోలీస్ అధికారులకు మహిళల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించేలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. సమాజ మార్పు ఒక్కరోజులో రాదు. కానీ ఒక మంచి ప్రణాళికతో, ప్రజల మద్దతుతో తప్పకుండా సాధ్యమే.

ఈ కుటుంబ సలహా కేంద్రం అనేది మొదటి అడుగు. ఇది ఇప్పటివరకు చూపిన ఫలితాలు చూస్తే, భవిష్యత్తులో ఇది మరింత మంది జీవితాల్లో శాంతి, సమానత్వం తీసుకురాగలదని అంచనా. ఈ కేంద్రమే కాదు మన సమాజంలో ప్రతి ఒక్కరిలోనూ బాధ్యత ఉంటే, మహిళలపై హింసకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చు. ప్రతి వ్యక్తి ఈ మార్పులో భాగస్వామి కావాలి.

మా వంతు కృషి. మీ మద్దతుతో సమాజంలో మంచి మార్పు తప్పకుండా వస్తుంది జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్

# ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ కేసులో హైకోర్టు అనుకూలంగా తీర్పు

మదనపల్లె, జూలై 12, మనం న్యూస్:ఈ తీర్పును ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ స్వాగతిస్తుందని ఈ తీర్పు పట్ల సంపూర్ణమైన హర్షం వ్యక్తం చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ అప్నా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గత నెలన్నర రోజులుగా ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ కు మద్దతుగా అప్నా ఏ అంశాలనైతే మాట్లాడిందో అదే అంశాలను రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు తమ తీర్పులో వ్యాఖ్యానించింది . దీంతో అప్నా ఏ అంశాన్ని అయినా తీసుకున్నదంటే దాని గురించి సంపూర్ణమైనటువంటి కూలంకుషమైన పరిశోధన చేసిన తర్వాతనే మాట్లాడుతుందని రుజువైందని డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి అన్నారు. గత నెల రోజులుగా వారి న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ చేస్తున్న ఉద్యమానికి, అప్నా అన్ని రకాలుగా మద్దతుగా నిలిచింది దీంతో డాక్టర్లకు సంబంధించిన న్యాయమైన ప్రతి సమస్యకు అప్నా మద్దతుగా నిలుస్తుంది విజయం సాధించేవరకు పోరాడుతుంది అని రుజువైంది అని ఫెడరేషన్ ఆఫ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి అన్నారు.

గత సంవత్సర కాలంగా ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ కు జరుగుతున్న అన్యాయానికి ముగింపు పలుకుతూ,

వాళ్ళ వాదనను కరెక్టు అని నిర్ధారిస్తూ మిట్ట వంశి అనే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ హైకోర్టులో వేసిన కేసులో అతనికి అనుకూలంగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఇది చాలా శుభ పరిణామం అని ఆయన అన్నారు మొదటి నుంచి కూడా ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ కు పూర్తి మద్దతు తెలుపుతూ వారి కార్యకలాపాలకు కావలసిన నైతిక మద్దతు ఇచ్చి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి, వారికి మద్దతుగా నిలిచింది ఒకవేళ పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వడానికి లేట్ అవుతూ ఉంటే కనీసం ఆయా మెడికల్ కాలేజీలలో వాళ్లు ఒక సంవత్సరం ఇంటర్న్ షిప్ పూర్తి చేశారు, అనే సర్టిఫికెట్ ఇచ్చినా, కనీసం వారు ప్రైవేట్ హాస్పిటల్ల లో పనిచేసుకొని బ్రతకడానికి అవకాశం ఉండేది. కనీసం వారికి ఆ సర్టిఫికెట్ కూడా మెడికల్ కాలేజీల ద్వారా ఇవ్వవద్దని, మెడికల్ కాలేజీలకు ఏపీఎంసీ సూచన చేయడం చాలా దారుణం. ఇది ఒక కక్షపూరితమైన చర్య అని డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి అన్నారు. గత నెల రోజులుగా ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ విషయంలో ఎన్నోసార్లు పత్రికాముఖంగా, సోషల్ మీడియా ముఖంగా, ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ సమావేశాల్లో డాక్టర్ ఏ వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఒకసారి ఒక మెడికల్ కాలేజీ కాంపెన్సేటరీ సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత, ఆ సర్టిఫికెట్లు సరైనది కాదనే అనుమానం వ్యక్తం చేస్తూ వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ నిరాకరించే హక్కు ఏపీఎంసీకి లేదని, ఒకవేళ అవి కరెక్ట్ కాదని భావిస్తే మన ఎంబసీ ద్వారా గాని లేదా, సంబంధిత అధికారుల ద్వారా గాని ఆ సర్టిఫికెట్ లు ఇచ్చిన కాలేజీ వాళ్ళతో వెరిఫికేషన్ చేసుకోవాల్సిన బాధ్యత ఏపీఎంసీ దే అని, తమ బాధ్యతను విస్మరించి పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవడం మంచిది కాదని ఆ పేరుతో నెలల తరబడి సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తే తరువాత ఆ సర్టిఫికెట్లు సరైనవి నిర్ధారణ అయిన తర్వాత, ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్లు కోల్పోయిన సంవత్సరము, రెండు సంవత్సరాల అమూల్యమైన కాలాన్ని ఎలా తీసుకొస్తారు తీసుకురావడం అసాధ్యం కదా,?.ఇది వారికి జరిగే తీవ్ర అన్యాయం కాదా.? కాబట్టి వెంటనే వారికి పెర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని అప్నా డిమాండ్ చేసినా కూడా ఇంతవరకు ఏపీఎంసీ పెడచెవిన పెట్టి వారికి ఇప్పటికే తీరని అన్యాయం చేసిందని, ఈ కోర్టు తీర్పు తర్వాత అయినా వెంటనే రెండు మూడు రోజుల్లో అర్హులైన అందరికీ పర్మనెంట్ రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని అప్నా డిమాండ్ చేస్తుంది. కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ లో అప్నా నెల రోజులుగా డిమాండ్ చేస్తున్న ఇదే అంశాలను ప్రస్తావించింది డాక్టర్లకు సంబంధించిన అన్ని సమస్యల సాధనకు మీఅందరి మద్దతు తో అప్నా ముందుండి పోరాడుతుందని తెలియజేస్తున్నాము. .... ఏపీ మెడికల్ కౌన్సిల్ ఇప్పటికైనా



ఇంకా కాలయాపన చేయకుండా ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ను ఆధారంగా చేసుకొని కాంపెంజేటరీ సర్టిఫికెట్లు ఉన్న ప్రతి ఒక్కరికి కూడా ఒక సంవత్సరం ఇంటర్నేషిప్ ఆధారంగా పెర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని అప్నా విజ్ఞప్తి చేస్తుంది. మెడికల్ కౌన్సిల్ ఇంకా కోర్టు కేసులో గెలిచిన మిట్ట వంశీ తో పాటు, అదే అర్హతలు కలిగిన మిగతా అందరు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ కు వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా ఒక సంవత్సరం పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని అప్నా డిమాండ్ చేస్తుంది. ఇప్పటికే పేద మధ్యతరగతికి దిగువన ఉన్న విద్యార్థులు ఈ జాప్యం కారణంగా అనేక రకాలైన ఇబ్బందులకు గురయ్యారని అవమానాలకు గురయ్యారని సమాజంలో డాక్టర్లుగా వైద్యం చేయాల్సిన ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఏవో ఇతర పనులు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇది చాలా దారుణం అని వెంటనే వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇచ్చి ఇప్పటివరకు జరిగిన అన్యాయం లో కొంతైనా న్యాడికల్ కౌన్సిల్ ఇంకా కోర్టు కేసులో గెలిచిన మిట్ట వంశీ తో పాటు,

అదే అర్హతలు కలిగిన మిగతా అందరు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ కు వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా ఒక సంవత్సరం పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని అప్నా డిమాండ్ చేస్తుంది.

ఇప్పటికే పేద మధ్యతరగతికి దిగువన ఉన్న విద్యార్థులు ఈ జాప్యం కారణంగా అనేక రకాలైన ఇబ్బందులకు గురయ్యారని అవమానాలకు గురయ్యారని సమాజంలో డాక్టర్లుగా వైద్యం చేయాల్సిన ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఏవో ఇతర పనులు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇది చాలా దారుణం అని వెంటనే వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇచ్చి ఇప్పటివరకు జరిగిన అన్యాయం లో కొంతైనా న్యాయం చేయాలని అప్నా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు





**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**

శాంతిపురం మండలం జూలై 12 మనం న్యూస్: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం శ్రద్ధతో కృషి చేస్తూ ఉందని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండల పరిధిలోని అబకల దొడ్డి కాలనీలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శాంతిపురం మండలంలో మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఏడాది సుపరిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాలనీవాసులకు వివరించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని వివరించారు. ప్రతినెలా ఒకటో తేదీన 4000 రూపాయల పింఛన్లు అందడం జరుగుతున్నది అన్నారు. మహిళలకు దీపం టు పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతున్నదని వివరించారు. తల్లికి వందనం పథకం కింద ఒక ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి డబ్బులు వారి తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చేందుకుగాను ప్రధానంగా 16 వేల పైబడి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పేదలు, నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకుగాను పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. మహిళలకు త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరిగిందని,మామిడి రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారని వివరించారు.కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ మేరకు సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ముద్రించిన ప్రత్యేక కరపత్రాలను అందరికీ పంపిణీ చేశారు.స్పందించిన మహిళలు–తల్లికి వందనం పై ఆనందం: కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు పెద్ద ఎత్తున స్పందించారు. తల్లికి వందనం కార్యక్రమంలో తమకు ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉన్నారని అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు జమ అయ్యిందని ఆనందంతో ఎమ్మెల్సీ శ్రీనివాసులకు, పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఒకటో తేదీన పింఛన్ కూడా 4000 అందుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై నమ్మకం ఉందని, కుప్పం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, జీవితాంతం ఆయనను గుర్తు పెట్టుకుంటామని మహిళలు గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజల స్పందన పై నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పర్యటన



సోమల జూలై12 మనం న్యూస్: సోమలలో నేడు పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటిస్తున్నట్లు వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు గంగాధరం రాయల్ శనివారం తెలిపారు. సోమల– కందూరు రోడ్డులోని మామిడి కాయల మండీ వద్ద బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంకాలం 3 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే హాజరు అవుతారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ సీనియర్ జూనియర్ నాయకులు,కార్యకర్తలు,పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డ్రైవర్ హత్య కేసులో జనసేన నేత వినుత దంపతులు అరెస్ట్

### వేటు వేసిన పార్టీ!

### హత్య కేసుల్లో ఐదుగురిని అరెస్ట్ చేసిన చెన్నై పోలీసులు



శ్రీకాళహస్తి (ప్రతినిధి) జూలై 12 మనం న్యూస్: హత్య కేసులో ఇరుకున్న శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జ్ కోటా వినుత కోట వినుత పార్టీ బహిష్కరించి హత్య కేసులో ఆమెను చారిస్తున్న చెన్నై పోలీసులు శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జ్ కోట వినుత వ్యక్తిగత శ్రీనివాసులు చెన్నైలో హత్యకు గురయ్యారు ఈ కేసు దర్యాప్తు చేసిన పోలీసులు వినుతాను అరెస్ట్ చేశారు ఈ ఈ వివాదంపై స్పందించిన జనసేన పార్టీ అధినాయకత్వం వెంటనే ఆమెను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది వినుతా వద్ద శ్రీనివాసులు అలియాస్ రాయుడు ఈమధ్య కనిపించకుండా పోయాడు చివరకు చెన్నైలో మురికి కాలువలో శవమై కనిపించాడు ఆ డెడ్ బాడీని రికవరీ చేసుకున్న పోలీసులు మింట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారిస్తున్నారు చనిపోయిన వ్యక్తి చేతి మీద జనసేన గుర్తు వినత పేరు ఉండటంతో ఆ దిశగానే పోలీసులు విచారణ చేపట్టారు అప్పుడే తెలిసింది అది వినత వద్ద పనిచేసే రాయుడు డెడ్ బాడీ అని అప్పటి కేసు దర్యాప్తు వేగంగా చేశారు. రాయుడు హత్య కేసు విచారణలో భాగంగా జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోటతో పాటు చంద్రబాబును కూడా చెన్నై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వీళ్ళతోపాటు మరో ముగ్గురుని అరెస్ట్ చేసిన విచారిస్తున్నారు చనిపోయిన రాయుడుకు మాకు ఎటువంటి సంబంధం లేదని జూన్ లో ప్రకటించారు వినుత బొక్కసంపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు పిఏ డ్రైవర్ గా పని చేశాడు సడన్ గా గత నెలలో అతని తొలగించారు ఆ వ్యక్తితో సంబంధం లేదని పేపర్ ప్రకటన ఇచ్చారు సోషల్ మీడియాలో కూడా విస్తృతంగా ప్రచారం చేశారు విధుల నుంచి తొలగించిన 10 15 రోజుల్లోనే రాయుడు శవమై తేలడంతో వినతపై అనుమానం పెరిగింది ఆ దిశగానే పోలీసులు విచారణ చేస్తున్నారు ఇలాంటి అనుమానాలు ప్రజలలో ఉండటం పోలీసులు అరెస్ట్ చేయటంతో ఆమెను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు జనసేన ప్రకటించింది

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### కరపత్రాలు ఆవిష్కరణ



శ్రీకాళహస్తి (ప్రతినిధి )జూలై 12 మనం న్యూస్: శ్రీకాళహస్తి మండలం అమ్మపాలెం చుక్కలు నిడుగల్లు శాఖ సమావేశం టి మణి అధ్యక్షతన జరిగిన సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య పాల్గొని మాట్లాడుతూ పార్టీ స్థాపించి రెండు 2025 డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తయిందని ఈ వందేళ్ళ కాలంలో భూమి కోసం భూ సంస్కరణలు చేపట్టాలని రాజ భరణాల రద్దుకై బ్యాంకుల జాతీయ కరణ కు కార్మిక చట్టాల అమలు కొరకు పలు ఉద్యమాలు నిర్వహించి చట్టాలు చేయించగలిగిందన్నారు సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టాన్ని సాధించామని అన్నారు తిరుపతి జిల్లాలో అనేక రకాల సమస్యలు పార్టీ అని ఈ దేశంలో రాష్ట్రములో జిల్లాలలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు విద్యార్థి యువజన మహిళల హక్కుల సాధన కోసం కార్మికుల ఉద్యోగాల న్యాయమైన కోరికల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్న తిరుపతి జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి బుజ్జమ్మ పోలయ్య చెంచయ్య భరత్ వెంకటమ్మ రాజేశ్వరి శానమ్మ. మునెమ్మ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ అప్ కుప్పం వారియర్స్ పి ఈ ఎస్ మెడికల్

### కాలేజీ చే ఉచిత కంటి చికిత్స




కుప్పం జూలై 12 మనం న్యూస్: లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ మరియు పీ ఈ ఎస్ మెడికల్ కాలేజీ చే ఉచిత కంటి చికిత్స %డ% డయాబెటిక్ శిబిరం నిర్వహించడం జరిగింది. దాదాపు వంద మంది ఇందులో పాల్గొన్నారు. 27 మంది కి ఉచిత కంటి శాస్త్ర చికిత్సకు ఎంపిక చేసారు. అదే విధంగా ఈ రోజు వైద్య శిబిరానికి వచ్చిన వారికీ ఇండియన్ గ్యాస్ డీలర్ అజిత్ మరియు వారి కుటుంబ సభ్యులు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ , కార్యదర్శి సెంథిల్ కుమార్ , కోశాధికారి చరణ్ , క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ , డైరెక్టర్స్ సెల్వం , డా . కృష్ణమూర్తి , ఆజాద్, లియో ఫ్యూచర్ కుప్పం ఇంజనీరింగ్ కాలేజ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ గంగాధర్ %డ% పి ఈ ఎస్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## శివయ్య సేవలో మంత్రులు





శ్రీకాళహస్తి (ప్రతినిధి) జూలై 12 మనం న్యూస్ : శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీ వాయు లింగేశ్వర స్వామిని శనివారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు వీరికి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేయించారు అనంతరం దక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులతో ఆశీర్వచనం పలికి స్వామి అమ్మ వాళ్ళ తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి డిప్యూటీ కృష్ణారెడ్డి ఆలయ అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గంగాధర నెల్లూరు లో అన్నా క్యాంటీన్ కోసం భూమి పూజ చేసిన రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, గొట్టిపాటి రవికుమార్ గారు

**గంగాధర నెల్లూరులో అన్నా క్యాంటీన్ కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ..**



(గంగాధర నెల్లూరు,జులై 12 మనం న్యూస్): చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అన్నా క్యాంటీన్ కోసం భూమి పూజ చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు మరియు చిత్తూర్ ఎంపీ దుగ్గమల్ల ప్రసాద్ రావు గారు, ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ %ఎ వీ% థామస్ గారు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ గారు, పుంగనూరు ఇన్చార్జి చల్లా బాబు గారు, దొరబాబు, అనురాధ, హేమలతలు పాల్గొన్నారు..ద

## చిత్తూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్ ని పరామర్శించిన మంత్రి మండిపల్లి

**శివకుమార్ కు 2.00 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు ఇచ్చిన మంత్రి**



(చిత్తూరు జూలై 12 మనం.న్యూస్): చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై ఇటీవల వైసీపీ రౌడీ మూకల దాడిలో గాయపడి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్ ను అక్కడికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు. ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షలు, అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శివకుమార్ కు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నాయకుల ప్రోద్బలంతో దాడి జరిగిన విధానం గురించి శివకుమార్ వివరిస్తుంటే చాలా బాధ కలిగింది. నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలపై, మీడియా ప్రతినిధులపై ఈ తరహా దాడులను క్షమించేది లేదు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. శివకుమార్ పై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాము. మీడియా హక్కులను కాపాడే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది...

## అమ్మవారి సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



తిరుచానూరు, జూలై 12 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

**ఏపీఎస్ ఆర్టీసీ పీస్ మునిరత్నం**



కుప్పం జూలై 12 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి 20 వార్డు లో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చాము ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ పి ఎస్ మునిరత్నం, కౌన్సిలర్ సోమ శేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్రశేఖర్, 16 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి హర్షధర్మ తేజ,నాను, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఇంటింటి పర్యటనలో ప్రజాప్రతినిధులకు బ్రహ్మరథం పడుతున్న ప్రజానీకం**

**గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి మూడు 33/11 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి**





(గంగాధర నెల్లూరు, జూలై 12మనం న్యూస్):సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పర్యటనకు వెళ్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రజానీకం బ్రహ్మరథం పడుతున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు.

శనివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మరియు గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం.థామస్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలి సంవత్సరంలోనే సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమ పథకాల అమలుకు హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా అర్హులకు సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల రాష్ట్ర ప్రజానీకం సంతృప్తితో ఉన్నారని, ఈ నేపథ్యంలో ఇంటింటి పర్యటనకు వెళుతున్న ప్రజాప్రతినిధులకు ప్రజలు జేజేలు పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే పటిమ ముఖ్యమంత్రి వారికి పుష్కలంగా ఉందని తెలిపారు. తోతాపురి మామిడి కి సంబంధించి గత ఏడాది 2.5 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఈ ఏడాది సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి ఉన్నదని తెలిపారు. మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు చెందిన మామిడి రైతులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు మరియు ట్రేడర్లతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి కేజీ మామిడికి ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రూ. 8.00, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద రూ. 4.00, మొత్తం కేజీ తోతాపురి మామిడి కి రూ. 12.00 గిట్టుబాటు ధర అందేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గత మూడు రోజుల నుండి ఢిల్లీ పర్యటనలో ఉంటూ కేంద్రం నుండి రూ. 120 కోట్లను మంజూరు చేయించి రైతులకు అందించేలా చర్యలు చేపట్టారన్నారు. బంగారుపాలెం లో జర్నలిస్ట్ పై జరిగిన దాడిని అప్రజాస్వామికంగా భావించి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి స్థానిక శాసనసభ్యులు బాలగంగనపల్లి, గాదంకి, రామచేనుపల్లిలో 33/11 కెవి సబ్ స్టేషన్ల ఏర్పాటు చేయాలని కోరారని, అందుకు సంబంధించిన ప్రతిపాదనను సిద్ధం చేసి పంపినట్లయితే సబ్ స్టేషన్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీడాక్టర్ దగ్గ మల్లప్రసాద్ రావుగారు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే

డాక్టర్%ఎ. వీ%. థామస్ గారు. స్థానిక పార్టీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సన్నదికి..... వలసారెడ్డి శివయ్య ఎనలేని సేవలు..!

**మాధవుడే......దివి నుండి భువికి దిగి వచ్చి.... వలసారెడ్డి శివయ్య రూపంలో... తన భక్తులుకు తానే స్వయంగా,అన్నదాన ఉపచారంతో సాక్షాత్కరించిన వైనం**

**హిందూ ధర్మ పరిరక్షణ యువ చైతన్య మహా పాదయాత్రలో పీఠాధిపతులు**





చిన్నగొట్టిగల్లు జూలై 12 మనం న్యూస్: ఎర్రవారిపాలెం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయం,శనివారం భక్తులతో కిటకిటలాడింది. శాస్త్రోక్తంగా వేద పండితులు, మంత్రోచ్చారణలు మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి భక్తులుకు తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం యావన్మంది భక్తులుకు అన్నం రూపంలో స్వామి వారు సాక్షాత్కరించారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.ఆకలిగొన్న వారికి అన్నం రూపంలోనే దేవుడు సాక్షాత్కారిస్తాడన్నది ప్రగాఢ విశ్వాసం.దేవునికి సేవా పరిచర్య చేసే భాగ్యం కోసం తన తండ్రి వలసారెడ్డి సిద్దరామిరెడ్డికి జ్ఞాపకార్ధం గా ఆయన కుమారుడు శివ ప్రసాద్ రెడ్డి తలకోన పుణ్యక్షేత్రంలో నిత్య అన్నదానం క్యాంటీన్ ను నిర్మించి భక్తుల ఆకలి భాదల్ని తీరుస్తున్నాడు.

ఈ సందర్బంగా బి జె పి చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ సాక్షాత్తు కైలాసగిరీశుడైన పరమేశ్వరుడు తలకోన పుణ్యక్షేత్ర ఆలయ సన్నిధికి వచ్చే భక్తులు, తాము కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా సాక్షాత్కరించి దేవుడైతే......మాజీ జెడ్పీ చైర్మన్ సిద్దరామిరెడ్డి తనయుడు వలసా రెడ్డి శివప్రసాద్ రెడ్డి,తలకోన సిద్దేశ్వర స్వామి సన్నిధికి వచ్చే భక్తుల ఆకలి బాధల్ని తీర్చడానికి,నిత్య అన్నదానం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారని ఆయన్ను మనసున్న మా రాజు అంటూ పేర్కొన్నారు , వలసారెడ్డి శివన్న గొప్పతనం తో పాటు అయనకున్న మానవత్వాన్ని దాతృత్వంగా పంచి పెట్టి మానవుల్లో దేవుడైయ్యాడన్నారు అనంతరం

శ్రీ భువనేశ్వరి పీఠము పీఠాధిపతులు, పూజ్య శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామి, ఆంధ్ర రాష్ట్రంలో "భగవద్భక్తి - కర్తవ్య దీక్ష - సమాజ శక్తి" అనే నినాదంతో మరోసారి "హిందూ దేవాలయ యువచైతన్య మహాపాదయాత్ర" సంకల్పించారు. సనాతన హైదవ ధర్మ పరిరక్షణ, దేవాలయాల, సంస్కృతాంధ్ర భాషా పరిరక్షణ కొరకు, హిందూ యువ చైతన్యం కోసం జూలై 12వ తేదీన తలకోన నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రను చేపట్టారు.

**పి ఈ ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో సర్జరీ విభాగం ఆధ్వర్యంలో**

# అత్యాధునికకార్పొరేట్ ఆసుపత్రుల వైద్య సేవలు.





కుప్పం జూలై 12 మనం న్యూస్: పి ఈ ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో సర్జరీ విభాగం ప్రఖ్యాత వైద్య నిపుణులు డాక్టర్"మయూర్ వి కాకు గారి ఆధ్వర్యంలో అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం పద్ధతులతోకార్పొరేట్ ఆసుపత్రుల వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యంతెలియజేసింది.బెంగళూరు, ముంబాయి వంటి మహా నగరాలలో లభించే అత్యాధునిక వైద్య సేవలుప్రస్తుతం కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రి నందు అతి తక్కువ ఖర్చుతో లభిస్తుండటంతో వైద్యులయొక్క చిరునామా తెలుసుకొని రోగులు బెంగుళూరు, ముంబాయి వంటి ప్రాంతాల నుండివచ్చి వైద్య సేవలు పొందుతున్నట్లు వైద్యులు డాక్టర్" మయూర్ తెలియజేశారు. అలాగేబెంగళూరు నుండి వచ్చిన వ్యక్తికి మెదడు క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించి బాగు చేయబడినది.మరియు ముంబాయి నుండి వచ్చిన జ్యోతి అనే వ్యక్తి వెన్నెముక నొప్పితో బాధపడుతూకదలలేని స్థితిలో ఉండడంతో అతి తక్కువ ఖర్చుతో వెన్నెముక ఆపరేషన్ చేసుకొనిపూర్వస్థితిని పొంది ఆరోగ్యంగా ఉన్నట్లు అలాగే 11 సంవత్సరముల గోకుల్ మేడపై నుండిపడిపోవడంతో డీప్ కోమా%ర% మెదడు పనిచేయలేని స్థితిలో రావడంతో అతనికి స్కాన్ నిర్వహించిమెదడు నందు 200 ఎం ఎల్ రక్తస్రావం ఉన్నట్లు గుర్తించి వెంటనే సర్జరీ నిర్వహించడంతో ప్రస్తుతంబాలుడు ఆరోగ్యంగా ఉన్నట్లు మరియు జయమ్మ వ్యక్తికి మెదడు మధ్య భాగంలో కణితిఉండడంతో తలనొప్పి మైకం వంటి సమస్యలతో బాధపడుతూ వివిధ ప్రదేశాలలో చూపించడంఇందుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంతో ఆ వ్యక్తిని పరిశీలించిన న్యూరోసర్జరీ వైద్యులు డాక్టర్" మయూర్ అతి సూక్ష్మ మైక్రోస్కోపీ పద్ధతిలో సర్జరీ నిర్వహించిటెఫ్లాన్ కోటింగ్ అమర్చినట్లు ఇటువంటి శస్త్ర చికిత్సకు కార్పొరేట్ ఆసుపత్రులలో సుమారుపది లక్షల ఖర్చు అవుతుందని దీనిని ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పూర్తి ఉచితంగా శాస్త్ర చికిత్సనిర్వహించినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్" మయూర్ మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలలో కార్పొరేట్ఆసుపత్రులలో నిర్వహించే అతి ఖరీదైన అరుదైన శస్త్ర చికిత్సలను ఇప్పుడు కుప్పం పి ఈ ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు అతి తక్కువ ఖర్చుతో మరియు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు.

ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సలను ప్రజలకు అందుబాటులో అతి తక్కువ ఖర్చుతోనిర్వహిస్తున్న న్యూరో సర్జరీ వైద్యులు డాక్టర్" మయూర్ గారిని ఆసుపత్రి యాజమాన్యంఅభినందించినట్లు మెడికల్ సూపరింటిండెంట్ డా. సుబ్రహ్మణ్యం ఎన్ కె తెలియజేసారు.అలాగే ప్రమాద ఇతర న్యూరో సర్జరీ సంబంధిత శస్త్ర చికిత్సలను వ్యయ ప్రయాసలతో సుదూర

ప్రాంతాలకు వెళ్లకుండా పి ఈ ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు పొందవచ్చునని తెలియజేశారు.

## గోరక్షే శ్రీరామరక్ష.. గో ఆధారిత పంచగవ్యపై శిక్షణ

**నవంబరులో మూడు రోజులు జాతీయ స్థాయి సదస్సు**

**కంచి మఠం విద్యాపీఠం నిరంజన్ వర్మ గురూజీ వెల్లడి**



తిరుపతి, జూలై12: సమస్త మానవాళి మంచి ఆరోగ్యానికి గో ఆధారిత పంచగవ్య ఔషధాలే ప్రధానమని, ఇందుకు గోరక్షే శ్రీరామరక్ష అని కంచి మఠం విద్యాపీఠం పంచగవ్య ఆచార్యులు నిరంజన్ వర్మ గురూజీ పేర్కొన్నారు. శనివారం సాయం సంధ్య వేళ శ్రీవారి పాదాల చెంత నెలకొన్న అలిపిరి గోశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గో పాదయాత్ర నిర్వహించిన బాలకృష్ణ గురు స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు జాతీయస్థాయిలో సదస్సు నిర్వహించి 2000 మంది పైగా దేశం నలుమూలల నుంచి హాజరయ్యే గో బంధువులకు పంచగవ్య ఔషధాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో నిర్వహించ తలచడం అభినందనీయమని అభయ హస్త గోవింద సేవా మండలి సభ్యులు చంద్రమౌళి, జగన్నాథం, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, ఆర్ఎస్ఎస్ పద్మనాభరెడ్డి, కనుమూరి గీతాంజలి, ఝాన్సీ లక్ష్మీబాయి, ప్రసన్న లక్ష్మి, శ్రీపతి తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానికులుగా తమ వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తామని వారు తెలిపారు. మానవ మనుగడకు పంచేంద్రియాలు ఎలా ఉపయోగపడతాయో గోవు నుంచి లభించే పంచగవ్యాలు మంచి ఆరోగ్యానికి ఉపయుక్తమవుతా యన్నారు. ఈ సమావేశంలో శ్రీ వినాయక సాగర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి ఉపాధ్యక్షులు సుకుమార్ సహాయ కార్యదర్శి సాయి కృష్ణంరాజు, శివ ప్రసాద్ రాజు, శ్రీపతి, కనుమూరి గీతాంజలి, ప్రసన్న, లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గజవాహనం పై ఊరేగిన అలిమేలుమంగమ్మ



తిరుచానూరు, జూలై 12 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శనివారం సాయంత్రం గజవాహనం పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం ఉత్తరాషాఢ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీకృష్ణస్వామి ముఖ్యమండపంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు గజవాహనం పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ లు రమేష్, ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, సుభాస్కర్ నాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా పూతలపట్టు ప్రభాకర్!





పూతలపట్టు జూలై 12(మనం న్యూస్): పూతలపట్టు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియామకంచేసినందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏ పి సి వైయస్ షర్మిల రెడ్డి ఏఐసీసీ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ఇన్చార్జి మాణిక్య ఠాగూర్ ఏఐసిసి కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా మన ప్రాంతానికి చెందిన పూతలపట్టు ప్రభాకర్ అని నియమించడం జరిగినది ఈ పదవి రావడానికి కాంగ్రెస్ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కాంగ్రెస్ పార్టీని గడపగడపకు తీసుకునిపోతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి పూర్వ నాయకులను నేటి యువతరాన్ని ఆహ్వానిస్తూ కష్టపడుతున్నందుకు ఈరోజు పూతలపట్టు ప్రభాకర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ అధికార ప్రతినిధిగా నిర్మించడంచాలా సంతోషంగా ఉందని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజలంతా కూడా హర్షిస్తున్నారు కాంగ్రెస్ పెద్దలైనటువంజంగా గౌతం డాక్టర్ చింతామోహన్ పోటుగాడు భాస్కర్ వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తనను ఎన్నుకున్నందుకు అతను వారికి శుభాకాంక్షలు తెలిపారు పెద్దలందరూ కూడా బాధ్యతలు అప్పగించారు ఈ బాధ్యతను ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాల తనకు ఇచ్చిన పదాన్ని తప్పకుండా తోచ తప్పకుండా నెరవేర్చమని కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతలను నేను శిరసవంచి కాంగ్రెస్ సిద్ధాంతాలను కాంగ్రెస్ అభివృద్ధిని కాంగ్రెస్ ఈ దేశాన్ని తీసుకుని చిన్న స్వతంత్రాన్ని కాంగ్రెస్ ఈ దేశానికి తీసుకుని వచ్చిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ఈ దేశాన్ని తీసుకున్నటువంటి గొప్ప పరిపాలన విధానాన్ని కాంగ్రెస్ విద్య వైద్య రంగాల్లో తీసుకున్న గొప్ప సంస్కరణను పేదరికం నిర్మూలన కోసం తీసుకొని వచ్చినటువంటి అనేక పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రతి ఇంటికి సౌభాగ్యం అని తెలియజేసే దానికి నా వంతు కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సమస్యల పైన పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# తిరుమల శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు..





తిరుమల, జూలై 12,మనం న్యూస్: తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు పలువురు ప్రముఖులు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కృష్ణ మోహన్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, సింగర్ గజల్ శ్రీనివాస్, సినీ నటుడు అశోక్ కుమార్ , సినీ హీరో సంతోష్ శోభన్ తదితరులు వేరువేరుగా తమ కుటుంబ సభ్యులతో కలిసి, శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు..

# క్రమశిక్షణ విలువలతో విద్యను అభ్యసించాలి: ఆర్ టి ఓ మురళి మోహన్

**విద్యార్థులు తన ఉనికిని కోల్పోకూడదు - సిఐ.రామ్ కిషోర్**



తిరుపతి జూలై 12 మనం న్యూస్ : విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని తిరుపతి ఆర్ టి ఓ మురళి మోహన్ అన్నారు. జూలో సింహంలా కాకుండా అడివిలో సింహం లాగా విద్యార్థులు తన ఉనికిని కోల్పోకూడదు అలిపిరి సిఐ.రామ్ కిషోర్ ఉన్నారు . శనివారం స్థానిక యశోద నగర్ లోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో నూతన స్కూల్ క్యాబినెట్ ను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి తిరుపతి ఆర్ టి ఓ కె.మురళి మోహన్,అలిపిరి సి ఐ పి ఎస్ వి రామ కిశోర్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు.అనంతరం కే. మురళి మోహన్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు బోనులో సింహంలా కాకుండ అడవిలో సింహంలా ఉండాలని మన వ్యక్తిత్వాన్ని మనమే పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో కూడిన విలువలను అలవర్చుకొని లక్ష్య సాధనకు శ్రీకారం చుట్టాలన్నారు.రామ్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని పాఠశాల విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించారని,డా.ఎ పి జె అబ్దుల్ కలాం చెప్పినట్లు నిద్రపోతూ కలలు కనండి నిద్ర లేచి ఆ కలలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. రాయిలా కూర్చోకుండా గడియారంలా పనిచేయాలని విద్యార్థులను కోరారు. పాఠశాల అధినేత కె. రాజుగోపాల్ రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ కే ఆర్ శ్వేతా రెడ్డి నూతన స్కూల్ క్యాబినెట్ కు అభినందనలు తెలిపారు.ఇది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకే కాకుండా దేశానికి,సమాజానికి క్రమశిక్షణ,విశ్వసనీయత,నిబద్ధత కలిగిన పౌరులుగా తీర్చి దిద్దుకోవడానికి ఎంతో తోడ్పడుతుందని చైర్ పర్సన్ కే.రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.పద్మశ్రీ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యసాయి రథోత్సవేడుకలు



శ్రీకాళహస్తి (ప్రతినిధి) జూలై 12 మనం న్యూస్: పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయి వారి రథోత్సవేడుకలను శనివారం నాడు పట్టణ పురవీధులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ పాండురంగారావు మాట్లాడుతూ... భగవాన్ శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని పేరిట శ్రీ స్వామివారి చిత్రపటాన్ని ఆవిష్కరించి భక్తులు స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందలనే సదుద్దేశంతో ఈ ప్రేమ ప్రవాహిని కార్యక్రమాన్ని శ్రీ సత్య సాయి భగవాన్ ఆస్థానమైన పుట్టపర్తి దేవస్థానం నుండి మే 6వ తేదీన ప్రారంభించడం జరిగిందని ఈ ప్రేమ ప్రవాహిని రథోత్సవాలు జూలై 30 నాటికి పూర్తి అవుతుందన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణానికి ప్రేమ ప్రవాహిని రథోత్సవ మహోన్నత కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, మాజీ ఉపాధ్యక్షులు వరప్రసాదుల అధ్యక్షతన సమీతి సేవ గ్రామ మైన కొత్తకండ్రిగలో శనివారం ఉదయం ప్రేమ ప్రవాహిని రధాన్ని ప్రారంభించి అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలో ముత్యాలమ్మ గుడివీధిలో ఉన్న భగవాన్ శ్రీ సత్య సాయిమందిరం వద్ద వుంచి విశేషంగా పూజలు, భజనలు నిర్వహించి పురవీధులలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో భక్తులు, మహిళా విశేషంగా స్వామివారి ఊరేగింపులో పాల్గొని కర్పూర నీరాజనాలు నారికేళాలు సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శ్రీ సత్య సాయి సేవ సమితి అధ్యక్షులు, కమిటీ సభ్యులు, వాలంటీర్లు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# చెన్నై కూపం నదిలో మృతదేహన్ని కనుగొన్న పోలీసులు

**శ్రీకాళహస్తి జనసేన పార్టీఇంచార్జి వినుత డ్రైవర్ రాయుడుగా గుర్తింపు.**

**హత్య కేసులో కోట వినుత, కోట చంద్రబాబు,దస్తర్ సాహెబ్, గోపి, శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఐటీ వింగ్ శివకుమార్ లను అరెస్ట్ చేసిన తమిళనాడు పోలీసులు.**

**కోట వినుత, కోట చంద్రబాబులను జనసేన పార్టీ నుండి బహిష్కరించిన అధిష్టానం.**




శ్రీకాళహస్తి, జూలై 12, మనం న్యూస్. శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు(25) మృతదేహం చెన్నైలోని కూవం నదిలో బైట పడింది. నది నాలుగవ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ఎం.ఎస్. నగర్ హౌసింగ్ బోర్డు నివాసం వెనుక మృతదేహంను స్థానికులు గుర్తించి ఈ నెల 8వ తేదీన పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎజుగినారు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికితీసి శవపరీక్ష కోసం స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. మృతుడు హత్యకు గురైనట్లు శవపరీక్షలో వెల్లడైంది. మృతుడు శరీరంపై జనసేన పార్టీ సింబల్ తో ఉన్న పచ్చబొట్టులో శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ వినుత పేరు ఉండడంతో చెన్నై పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ ఆధారాలను సేకరించారు. సిసి టివి ఫుటేజ్ లో ఉన్న వాహనం నెంబర్, వ్యక్తులను గుర్తించిన చెన్నై పోలీసులు శ్రీకాళహస్తి చేరుకున్నారు. శ్రీకాళహస్తిలోని జనసేన పార్టీ ఇన్చార్జ్ కోటా వినుత, కోట చంద్రబాబు, జనసేన పార్టీ ఐటీ వింగ్ శివకుమార్, గోపి, రేణిగుంటకు చెందిన దస్తర్ సాహెబ్ లను అనుమానిస్తూ విచారణ నిమిత్తం అరెస్ట్ చేసి చెన్నైకి తీసుకు వెళ్ళారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కోటా వినుత, కోట చంద్రబాబులకు డ్రైవర్గా బొక్కసంపాలెంకి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు విధులు నిర్వహిస్తున్నాడు. తమ కార్యకలాపాలు తమ వ్యక్తిగత వివరాలను తమ ప్రత్యర్థులకు రాయుడు అందిస్తున్నాడని గ్రహించిన కోట వినుత, కోట చంద్రబాబులు అతని విధులు నుండి తొలగిస్తూ ఈనెల 21 వ తారీఖున పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆపై రాయుడు తమిళనాడు లో శవమై తేలడం కలకలం రేపింది. శ్రీకాళహస్తిలో రాయుడును కిడ్నాప్ చేసి ఒక గోడౌన్ లో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసి ఆపై హత్య చేసి చెన్నై నదిలో పడేసి ఉంటారని తమిళనాడు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు శ్రీకాళహస్తిలో మృతి చెందార లేదా చెన్నైకి తీసుకొచ్చి హత్య చేశారా అనేది పోలీసులు విచారణలో తేల్సి ఉంది. .కోట వినుత, కోట చంద్రబాబును పార్టీ నుంచి బహిష్కరణ.శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాలెంకి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కోటా వినుత, కోట చంద్రబాబును బహిష్కరిస్తూ జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది.. కోట వినుతపై చెన్నైలో హత్య కేసు నమోదయిందని విషయం తెలుసుకున్న రాష్ట్ర జనసేన పార్టీ హెడ్ కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ వేములపాటి అజయ్ కుమార్ ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు.

## నేడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి చౌడేపల్లి కి రాక.



చౌడేపల్లి జూలై 12 మనం న్యూస్: రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 13న చౌడేపల్లి కి రానున్నట్లు వైకాపా మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి తెలిపారుపట్టణంలోని బైసాని కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2గంటలకు బాబు షూరిటీ.... మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి శాసనసభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా వస్తున్నారన్నారు మండలంలోని వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్దిరెడ్డి అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ మేరకు బైసాని కళ్యాణ మండపంలోని పరిసర ప్రాంతాలు పరిశీలించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల యువత అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు వైకాపా విద్యార్థి సంఘం విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ జిల్లా ఈవెన్ సెల్ కార్య నిర్వహణ కార్యకర్త పవన్ రాయల్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మంజునాథ్ రాము, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం పూజలు



చౌడేపల్లి జూలై 12 మనం న్యూస్: స్థానిక రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం పూజలను ఘనంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులు ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామి అమ్మవార్లకు విశేషాలు అలంకరణ గావించారు పట్టణం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు వారందరికీ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలోట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## రాజనాల బండ పై ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు



చౌడేపల్లి జూలై 12 మనం న్యూస్: సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై వెలసి ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు రాష్ట్రం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సత్య ప్రమాణాల కోసం పలువురు తరలి వచ్చారు కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రసన్న ఆంజనేయస్వామి లకు విశేషాభిషేకము అలంకరణ గావించారు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

## ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న సీఐ కృష్ణమోహన్



పూతలపట్టు జూలై 12(మనం న్యూస్):ఆటో డ్రైవర్లకుపూతలపట్టు పోలీస్ స్టేషన్ వద్ద సిఐ కృష్ణమోహన్ శనివారం సాయంత్రం డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల తోఆటో డ్రైవర్లు మర్యాదగా, మానవత్వంతో వ్యవహరించాలివేగం పరిమితి పాటించాలి.రద్దీ ప్రాంతాలలో నిదానంగా, నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి.రాత్రి వేళల్లో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి.హెడ్లైట్స్ సరిగా ఉండాలి, ప్రమాదం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలిఅన్నారుఆటో ఫిట్నెస్ సర్టిఫికెట్ లైసెన్స్ తగినవిగా ఉండాలి. సిగ్నల్స్ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.. ప్రయాణికుల నుండి ఎక్కువ డబ్బు వసూలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయి.

## ఘనంగా కాపునాడు అధ్యక్షులు జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి (ప్రతినిధి )జూలై 12 మనం న్యూస్: నియోజవర్గపు కాపునాడు అధ్యక్షులు జనసేన నాయకులు గరికపాటి చంద్రశేఖర్ బాబు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంకాలమ్మ గుడి వద్ద పూజ నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం అభిమానులు ఏర్పాటుచేసిన భారీ కేకులు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు సుమారు వేమంది పేదలకు అన్నదాన కార్యక్రమం భారీ స్థాయిలో చేశారు అభిమానులు టపాకాయలు కాల్చి ఆనంద ఉత్సవాల నడుమ గరికపాటి చందర్ శేఖర్ బాబు జన్మదిన వేడుకలను పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు జనసేన నాయకులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు

## కుప్పం సంఘంలో ఫ్లోక్ డాన్స్ వర్క్ షాప్ కార్యక్రమం



కుప్పం జూలై 12 మనం న్యూస్: కుప్పంమున్సిపాలిటీకి సంబంధించిడాన్స్ మాస్టర్ కల్పన ,తిరుపతి నుండి విచ్చేసిన ఫ్లోక్ డాన్స్ మాస్టర్ రవి ఆధ్వర్యంలో కుప్పం సంఘంలో ఫ్లోక్ డాన్స్ వర్క్ షాప్ జరిగింది అందులో పాల్గొని బెస్ట్ పెర్ఫార్మెన్స్ చేసిన వారికి ప్రశంసా పత్రాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ ,ఆర్ఆర్ రవి , కౌన్సిలర్ సోము ,శ్యామ్ ,గణేష్ మంజునాథ్ పాల్గొని అభినందించారు.

## వైకాపా జిల్లా బీసీ సభ్యులు విజయకుమార్ కి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నేతలు



శ్రీకాళహస్తి, జులై 12.,మనం న్యూస్. వైకాపా ఉమ్మడి జిల్లాల బీసీ సభ్యులుగా నూతనంగా నియామకమైన విజయకుమార్ ను వైకాపా నాయకులు, కార్యకర్తలు, మిత్రులు అభినందనలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు గా నియామకమైన సందర్భంగా ఆయన మిత్ర బృందం శుభాకాంక్షలు తెలిపారు.



## 2 వసారిసింగల్ విండో చైర్మన్ గా హేమచంద్రనాయుడు.

### మండల యువత ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం.

బంగారుపాళ్యం-జులై 12. మనం న్యూస్ :బంగారుపాళ్యం మండలం చంద్రశేఖరపురం సింగిల్ విండో చైర్మన్ గా రెండవసారి తెలుగుదేశం పార్టీకి చెందిన తగ్గువారిపల్లి పంచాయతీలోని బెజవాడ హేమచంద్రనాయుడు అధిష్టానం మేరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండవసారి పదవి వరించడంతో మండలంలోని టిడిపి యువత ఆధ్వర్యంలో స్థానిక ఉప సర్పంచ్ బెజవాడ లోకనాథ నాయుడు, హేమచంద్రనాయుడు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 14 వార్డ్ మెంబరు షబ్బీర్,మండల టివిఎస్ఎఫ్ జనరల్ సెక్రటరీ మహేష్,టీడీపీ యువతఉదయ్ సాయి, ఉమాపతి,ఇందిరమ్మ కాలనీ విజయ్,జనసేన శేషపురం వంశీ,భరత్ జల్లా,ముబారక్,వినీత్ సోము,గిరి,మదన్,దిన,బద్రి,నంద కిషోర్,శివ,కేశవ,భాష తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.



శ్రీకాళహస్తిరూరల్, జులై 12,మనం న్యూస్. సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య కోరారు. అమ్మపాలెం శాఖ సమావేశం మణి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ పార్టీ స్థాపించి రెండు 2025 డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తయిందని ఈ వందేళ్ళ కాలంలో భూమి కోసం భూ సంస్కరణలు చేపట్టాలని రాజ భరణాల రద్దుకై బ్యాంకుల జాతీయ కరణ కు కార్మిక చట్టాల అమలు కొరకు పలు ఉద్యమాలు నిర్వహించి చట్టాలు చేయించగలిగిందన్నారు సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టాన్ని సాధించామని అన్నారు తిరుపతి జిల్లాలో అనేక రకాల సమస్యలు పార్టీ అని ఈ దేశంలో రాష్ట్రములో జిల్లాలలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు విద్యార్థి యువజన మహిళల హక్కుల సాధన కోసం కార్మికుల ఉద్యోగాల న్యాయమైన కోరికల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్న తిరుపతి జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి బుజ్జమ్మ పోలయ్య చెంచయ్య భరత్ వెంకటమ్మ రాజేశ్వరి శానమ్మ. మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మండల ఆర్టిఐ విభాగ అధ్యక్షుడు గా నీరుకట్టి నేతాజీ



ఎస్ ఆర్ పురం జూలై 12 మనం న్యూస్... వైయస్సార్సీపి పార్టీ ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు గ్రామానికి చెందిన నీరుకట్టి నేతాజీ ను మండల ఆర్టిఐ విభాగ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా నీరు కట్టి నేతాజీ మాట్లాడుతూ తన పదవికి సహకరించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు ఇన్చార్జి విజయనంద రెడ్డి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కృపాలక్ష్మి కి ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ శ్రేణులు పై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని వారికి అండగా నిలబడతానని తెలిపారు. పలువురు కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని ప్రసాదరావుకు విజ్ఞప్తి చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే

పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు విజ్ఞప్తి చేశారు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్. కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు సానుకూలంగా స్పందించారు. పూతలపట్టు అభ్యున్నతికి తన సహాయ సహకారాలు అందించేందుకు వెనకాడబోనని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి భరోసానిచ్చారు. చిత్తూరు ఎంపీని కలిసిన వారిలో పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి బాబు రావు,సురేంద్ర నాయుడు, దేవాజీ,దాము,అర్జున,జ్ఞాను చౌదరి,ధరణి,మాధవరావు,కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు

## పేదల బడుగు బలహీన వర్గాల నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు(పెద్దాయన) సంస్మరణ సభను విజయవంతం చేద్దాం



రాయచోటి జులై 12 మనం న్యూస్: అందరూ ఆహ్వానితులే రండి కదలి రాండి సంస్మరణ సభను విజయవంతం చేద్దాంసుండుపల్లి టౌన్ %వీ.జ.=% కల్యాణ మండపం బైరాగి గుట్ట దగ్గర నందు 13-07-2025 ఆదివారం ఉదయం 10.00 గంటలకు పేద బడుగు బలహీన వర్గాల మైనార్టీ వర్గాల బీసీల ముద్దుబిడ్డ మన నాయకుడు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు సంస్మరణ సభను సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అభిమానులు ఏర్పాటు చేస్తున్నారు కావునా ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున హాజరై పెద్దాయన గారి సమస్మరణ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.

## వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైనా వైస్సార్సీపీ నాయకులు మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం



గాలివీడు జులై 12మనం న్యూస్ :గాలివీడు మండలంలో జరిగిన వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైనా వైస్సార్సీపీ నాయకులు మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం ఈ సమావేశంలో బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సంపద సృష్టిస్తాను అని చెబితే రాష్ట్ర ప్రజలతో పాటు నేను కూడా నమ్మాను ఎన్నికల తరువాత చూస్తే వారి సంపదను పెంచుకొనే పనిలో పడి రాష్ట్ర ప్రజలను విస్మరించారని తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించారు

ఈ కార్యక్రమంలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీకాంత్ రెడ్డి లక్కీరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ రమేష్ కుమార్ రెడ్డి సుదర్శన్ రెడ్డి యాదబూషన్ రెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్దాయత్తున పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ విజయోత్సవ్ -2025

### నీట్ లో అత్యుత్తమ ర్యాంకులు






తిరుపతి జూలై 12 మనం న్యూస్ : తిరుపతి మహతి కళాక్షేత్రంలో జేఈఈ, నీట్ లలో అత్యున్నత ర్యాంకులు సాధించారని విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . నారాయణ విద్యాసంస్థలు స్థానిక నారాయణ విద్యా సంస్థలు జీ మరియు నీట్ పరీక్షలలో ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయి 51వ ర్యాంకు తో పాటు మొదటి వెయ్యిలో 6 అత్యుత్తమ ర్యాంకులను సాధించిన సందర్భంగా స్థానిక మహతి ఆడిటోరియం లో నిర్వహించించిన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి జిల్లా ఎస్ పి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు తిరుపతి లోనే చదివి ఐఐటీ , నీట్ వంటి పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం చాల గొప్ప విషయమనీ , విద్యార్థులను టాప్ ర్యాంకులు సాధించే విధంగా శిక్షణ నిచ్చిన కళాశాల యజమాన్యానికీ అభినందలు తెలుపుతూ, విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థల ప్రెసిడెంట్ కె. పునీత్ మాట్లాడుతూ,దేశంలోని అన్ని రాష్ట్రాల జిల్లా కేంద్రాలలో తమ విద్యా సంస్థలను స్థాపించి మరెంతో మంది విద్యార్థులను జీవితంలో అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లటమే తమ ఆకాంక్షని తెలిపారు. విద్యాసంస్థల అకాడమిక్ హెడ్ డాక్టర్ .ప్రమీల మాట్లాడుతూ, తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో జీ అడ్వాన్స్ లో మొదటి వంద ర్యాంకులలో 30 ర్యాంకులు ఓపెన్ కేటగిరీ లో సాధించారని,నీట్ లో తెలుగు రాష్ట్రాలలోనే కాక దక్షిణ భారత దేశంలో తమ విద్యార్థి 18వ ర్యాంకుతో టాప్పర్ గా నిలిచాడని తెలిపారు. ( %ణ+వీ% ) డీజీమ్ కొండలరావు మాట్లాడుతూ జిల్లాలో తమ విద్యార్థులు 100 కు పైగా ( %××, చీ×% ) ఐఐటి,నీట్ మరియు 50కి పైగా ఎంబిబిఎస్ (%వీదీదీ%) సీట్లు సాధించడం గర్వకారణమని తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్లు ప్రిన్సిపల్స్ జ్ఞాపికలతో సత్కరించారు.

# రూ. 30 లక్షలు అప్పుగా తీసుకుని.. 15 మంది వృద్ధులను మోసం చేసిన మహిళ

### లబోదిబోమంటున్న 15 మంది వృద్ధులు.

### ఆర్ సి పురం పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత వృద్ధులు.



రామచంద్రాపురం: కూలి నాలి,కాయ కష్టం చేసి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ డబులు పోగు చేసుకున్న 15 మంది వృద్ధుల నుంచి వడ్డీకి అప్పుగారూ. 35 లక్షలు తీసుకున్న మహిళ అప్పు ఇవ్వలేనని చేతులెత్తేసి మోసం చేయడంతో వృద్ధులు లబోదిబోమంటూ, బోరుమని వినిపించి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన రామచంద్రపురం మండలం గంగిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. గంగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కె వెంకట ముని భార్య కె.లక్ష్మి గ్రామంలోని వృద్ధులను ఎంచుకొని వారు పోగు చేసి పెట్టుకుని ఉన్న డబ్బులను అధిక వడ్డీ ఇస్తానని నమ్మబలికి 15 మంది వృద్ధుల నుండి రూ. 35 లక్షల రూపాయలను అప్పుగా తీసుకుంది. మొదట ఇద్దరు ముగ్గురు వృద్ధుల నుండి అప్పు తీసుకొని వారికి వడ్డీలు సక్రంగా చెల్లిస్తూ నమ్మించింది. దీంతో మరి కొంతమంది వృద్ధులు కూడా కె. లక్ష్మికి అప్పుగా ఇచ్చారు. రాను రాను అప్పు ఇచ్చిన వారు ఎక్కువమంది కావడం, అప్పు మొత్తం కూడా పెరగడంతో వడ్డీలు చెల్లించలేక లక్ష్మి ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి భార్య దేశమ్మ దగ్గర మా బంధువుల ఇంటి వద్దకు వెళ్లి రావాలని బంగారు నక్కలీసు, బంగారు గాజులు తీసుకుంది. ఆ బంగారును ఇవ్వమని అడగగా రామచంద్రాపురం సప్తగిరి గ్రామీణ బ్యాంకులో కుదవ పెట్టానని, త్వరలో డబ్బులు కట్టి విసిపెట్టి ఇప్పిస్తానని చెప్పింది. రెండేళ్లు అవుతున్న బంగారు నగలు విసిపెట్టి ఇవ్వలేదు.... అప్పుగా తీసుకున్న డబ్బులు, వడ్డీలు చెల్లించకపోవడంతో సుబ్రహ్మణ్య రెడ్డి ఆమెను గట్టిగా నెల క్రితం నిలదీయడంతో నన్ను అప్పు చెల్లించమని వేధిస్తున్నారని ఆర్ సి పురం పోలీసులకు లక్ష్మి సుబ్రమణ్యం రెడ్డి పై ఫిర్యాదు చేసింది. దీంతో అప్పులు ఇచ్చిన మిగిలిన వృద్ధులు కూడా మా డబ్బులు మాకు ఇవ్వు అని గట్టిగా ఒత్తిడి చేయడంతో నేను మీ దగ్గర అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వలేను, మీకు దిక్కున చోట చెప్పుకోండంటూ ఎదురు తిరగడంతో గ్రామానికి చెందిన ఆ 15 మంది వృద్ధులు కష్టపడి సంపాదించిన డబ్బులు, వృద్ధాప్యంలో ప్రభుత్వం ఇచ్చిన వృద్ధాప్య పింఛను డబ్బులు పోగు చేసుకుంటే... వడ్డీ ఇస్తానని నమ్మించి అప్పు తీసుకుని లక్ష్మి మోసం చేసిందని ఆవేదనతో..... తిండి తిప్పలు తినకుండా బోరుమని చేర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ 15 మంది వృద్ధులు శనివారం ఎస్సై రవీంద్ర నాథ్ కు తమ వద్దనున్న ఆధారాలతో ఫిర్యాదు చేసి, మా డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయండి సార్ అంటూ వేడుకున్నారు . దీంతో ఆర్ సి పురం పోలీసులు లక్ష్మిని పోలీస్ స్టేషన్కు పిలిపించి వృద్ధులు దగ్గర తీసుకున్న డబ్బులు ఎప్పుడు ఇస్తావు అని అడగగా నేను ఇవ్వలేను నావల్ల కాదు.... నన్ను వేధిస్తే ఆత్మహత్య చేసుకుంటానని వృద్ధుల ముందే పోలీసులను బెదిరించింది. దీంతో పోలీసులు ఏమి చేయలేక వృద్ధులకు నచ్చ చెప్పారు. వృద్ధులు పోలీస్ స్టేషన్ నుండి వేడ్చుకుంటూ ఇంటిదారి పట్టారు. వృద్ధుల నుండి అప్పు తీసుకున్న లక్ష్మి పుత్తూరు కోర్టులో ఐపి దాఖలు చేసినట్లు సమాచారం.

# ఈరోజు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం

### తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మరియు ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమం అభివృద్ధి సాంస్థ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ గారు



మామిడి రైతులపై జగన్మోహన్ రెడ్డి కుట్రలు కర్ణాటక సాక్షిగా మరోసారి బట్టబయలు తోతాపురి మామిడి ఉత్పత్తి ఏడాదికి సగటున 2.5 లక్షల టన్నులు ఉంటుంది. ఈ ఏడాది 7లక్షల టన్నులకు చేరింది. పెద్ద ఎత్తున సరుకు మార్కెట్కు రావడంతో ధర పడిపోతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టింది. మామిడి రైతులు అడగకముందే కిలోకు రూ.4 సబ్సిడీని అందించి రైతు వద్దనున్న ఆఖరికాయ వరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలిచ్చినా అలజడి సృష్టించాలనే ఉద్దేశ్యంతో జగన్ కుట్రలు చేశాడు. జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పు...తోతాపురి మామిడికి ఆంధ్రప్రదేశ్ కంటే ఎక్కువ ధర కర్ణాటకలో లభిస్తుంటే ఏపీలో అమ్ముకోవడానికి అనుమతించాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధా రామయ్య 2025 జూన్ 11 న సీఎం చంద్రబాబుకి లేఖ రాయాల్సిన అవసరం ఏంటి?కర్ణాటకలో కేజీ రూ.4 మించి కొనుగోలు చేయడం లేదని కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యేమంజునాథ్ చెప్పిన విషయం వాస్తవం కాదా ? అక్కడ రూ.16కు కొంటున్నారని తప్పుడు ప్రచారం చేసి రైతుల్లో ఆందోళన కల్గించిన రైతుల ద్రోహులు వైసీపీ నేతలు కాదా?

ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీల ద్వారా కర్ణాటకలో ఒక్కో రైతు గరిష్టంగా రూ.40 వేలు మాత్రమే సాయంపొందుతుండగా, ఆంధ్రప్రదేశ్లో రూ.2 లక్షల వరకు రైతులు సబ్సిడీ పొందుతున్న విషయం నిజం కాదా?ఐదు హెక్టార్ల వరకు మాత్రమే మామిడి కొనుగోలు చేస్తామని అది రూ.4కు అని కర్ణాటకలోపరిమితి పెడితే ఇక్కడ ఎటువంటి పరిమితి లేకుండా రైతు దగ్గర ఉన్న పంట మొత్తాన్ని కొనుగోలుచేసి కేజీకి రూ.12 చెల్లించి రైతులకు అండగా నిలిచింది కూటమి ప్రభుత్వం కాదా?రైతుల నుంచి ప్రభుత్వం ఇప్పటివరకు 4 లక్షల టన్నులకు పైగా తోతాపురి మామిడిని కొనుగోలు చేసింది. వైసీపీ హయాంలో ఏనాడైనా ఇంత కొనుగోలు చేశారా?రైతులకు పరామర్శ పేరుతో బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు వెళ్ళి కార్యకర్తలతే రైతుల ముసుగేసి పట్టపగలు భీభత్సం సృష్టించి నిజమైన రైతులను, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి మీడియాపై కూడా దాడులకు దిగిన వైసీపీని దండుపాళ్యం బ్యాచ్ అంటే తప్పేముంది?పంటను కన్నబిడ్డగా భావస్తూ పంట బాగోగుల కోసం ప్రాణాలు కూడా లెక్క చేయని రైతు కష్టాన్ని అవమానిస్తూ రోడ్లపై కాయలు పారబోసి కార్లు, ట్రాక్టర్లతో తొక్కించడం వైసీపీ రైతు వ్యతిరేక చర్యకు నిదర్శనం కాదా ?బంగారుపాళ్యం పర్యటన జగన్ చేపట్టింది రైతుల కోసం కాదు.. బల ప్రదర్శన కోసమే. రాజకీయ లబ్ది కోసం వచ్చి హింసను ప్రేరేపిస్తూ ప్రశాంత వాతావరణానికి భంగం కల్గించే కుట్ర చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా?పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన %ఖా=% ఫుడ్స్ ఆధ్వర్యంలో సిండికేట్ ఏర్పాటు చేసి రైతుల నుంచి కేజీ రూ.1,2 చొప్పున కొనుగోలు చేసేందుకు కుట్రలను మీరు మర్చిపోయిన రైతులు మర్చిపోరు.ఐదేళ్ళ వైసీపీ పాలనలో తోతాపురి మామిడి ధర కేజీకి రూ.2 పడిపోయి రైతులు నష్టాలపాలైనా ఒక్కసారి కూడా ప్రభుత్వం సబ్సిడి ఇచ్చి ఆదుకోలదన్న విషయం ఏ మామిడి రైతుని అడిగినా చెప్తారు.మ్యాంగో పల్ప్ మీద ఉన్న 12 శాతం జీఎస్టీని, జ్యూస్లపై ఉన్న జీఎస్టీని తగ్గించాలని వైసీపీ హయాంలో ఒక్క రోజైనా కేంద్రం దృష్టికి తీసుకెళ్ళిన పాపాన పోలేదు. సీఎం చంద్రబాబు గారు పల్ప్ పై ఉన్న జీఎస్టీని తీసేయాలని, లని, జ్యూస్లపై ఉన్న క్రిస్లపై ఉన్న జీఎస్టీని తగ్గించాలని కేంద్రానికి లేఖ రాసి మామిడి రైతులకు అండగా నిలబడ్డారు.వీటన్నింటికీ సమాధానం చెప్పు జగన్మోహన్ రెడ్డి....?అని నరసింహ యాదవ్ తెలియజేశారు

# స్మార్ట్ మీటర్ల విద్యుత్ భారాలు, ట్రూ ఆఫ్ చార్జీలు వ్యతిరేకించండి

### సిపిఎం జిల్లా విస్తృత సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు ప్రజనీకానికి పిలుపు




రాయచోటి జులై 12 మనం న్యూస్: ప్రజల పై విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని స్మార్ట్ మీటర్ల ట్రూ ఆఫ్ చార్జీల పేరు తో ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వ విధానాన్నిప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీ. రవికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశం లో ఆయన మాట్లాడుతూప్రజల మీద ప్రభుత్వం 24-25 సంవత్సర%శీ% నకు మోపుతున్న విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం 842 కోట్ల రూపాయలను ఉపసంహరించుకోవాలని వచ్చిన సంవత్సర%శీ% లోపల 15485 కోట్ల అదనపు భారం మోపిందని వసూలు చేసిన 2873 కోట్ల రూపాయల్ని ప్రజలకి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు యూనిట్ కి నలభై పైసలు వసూలు చేస్తున్న విధానాన్ని ఆగస్టు నుండి నిలిపివేయాలని విద్యుత్ చార్జీలు పెంచభోమని తగ్గిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని తెలిపారు విద్యుత్ 2022 సవరణ చట్టం లో భాగంగానే విద్యుత్ రంగం ప్రైవేటీకరించి కార్పొరేట్ల జేబుల నిపండానికి కృషి చేస్తున్నదని విమర్శించారు ప్రతిపక్షంలో ఉన్నపుడు స్మార్ట్ మీటర్ల పగల్గొట్టండి అని పిలుపునిచ్చిన లోకేష్ వేగంగా స్మార్ట్ మీటర్ల అమలు చేయడం ప్రజానీకి చేస్తున్న అతి పెద్ద ద్రోహం గా పరిగనించాలని రాబోయే కాలంలో స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ప్రజలకు మద్దతుగా అన్ని ప్రజాసంఘాలు పార్టీ లు పోరాటాలు చేయాలన్నారు సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే రెండు వారాల్లో జిల్లా లో 15 మండలాలు 22 వార్డులు 8 గ్రామాల్లో విద్యుత్ చార్జీలు పెంపు వ్యతిరేక కార్యక్రమాలను సచివాలయాల నుండి కలెక్టరేట్ వరకు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రచార ఆందోళన కార్యక్రమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ. రామాంజులు డి. వెంకట్రామయ్య శాఖా కార్యదర్శులు మాధవయ్య వెంకటాచలపతి భాగ్యలక్ష్మి లక్ష్మీదేవి భాగ్యమ్మ సభ్యులు ఈశ్వరయ్య శివరాం ప్రసాద్ శ్రీరాములు గౌరి తదితరులు పాల్గొన్నారు.

### ఈరోజు గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు

# శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు గౌరవనీయులు

### శ్రీ కాళహస్తి శాసనసభ్యులు

శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి సూచనల మేరకు ఈరోజు పట్టణాధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని 19వ వార్డు రాజీవ్ నగర్ నందుగల ఇండ్లకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా కరపత్రాలు అందించి వారికి ఈ ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,పరిశ్రమలు, కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు మరియు మత్స్యకారులకు 20,000 ,గుంతల లేని రోడ్లు,204 అన్నా క్యాంటీన్లు ద్వారా పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం, రైతుకు 9 గంటల ఉచిత విద్యుత్తు, చేనేతల పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం ,తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఇవ్వడం, అర్హత కలిగిన పింఛనుదారులకు నెల నెల 4000 రూపాయలు ఇవ్వడం దివ్యాంగులకు 6000 రూపాయలు పూర్తి వైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పింఛను ఇవ్వడం మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పించడం ఈ సంవత్సరం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాబోవు రోజులలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆధ్వర్యంలో పోలవరం పూర్తి చేయడం అమరావతి రాజధాని పునర్నిర్మాణం చేయడం, నదుల అనుసంధానం చేయడం జరుగుతుందని మరియు ప్రజలకు ఏ ఏ సంక్షేమ పథకాలు అందించబోతున్నాము వివరాలు తెలియపరచి అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధించిన అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు

జి విజయ్ కుమార్ క్లస్టర్ గాటిపాకుల గోపీనాథ్ బూత్ ఇంచార్జ్ సురేష్ మరియు తులసమ్మ ,అమరావతి, ద్రాక్షాయని, పద్మ ,వాసు నాయుడు అరుణ్, కృష్ణ, శివయ్య, చెంచయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు ఈరోజు గౌరవనీయులు గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శనార్థం విచ్చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారు వారి గ్రామమైన ఊరందూరు లోని గృహమునకు ఆహ్వానించడం జరిగినది ఈ సందర్భంగా శాసనసభ్యుని కుటుంబం వారిని ఘనంగా సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ మంత్రివర్యులను శాలువాతో సత్కరించడం జరిగినది

